విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

అజరామరుడు ఎస్పీ బాలు

విశాలాంధ్ర-గుడివాడ : తన గాత్రంతో దేశవ్యాప్తంగా ప్రజలను మత్ర ముగ్ధులను చేసిన గాన గంధ్వరుడు పద్మభూషణ్ ఎస్పి బాలసుబ్రమణ్యంని భాతవతుల కొదండపాణి, ఉమామహేశ్వరి చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు భాగవతుల శ్రీనివాస చక్రవర్తి అన్నారు. సోమవారం బాలసుబ్రహ్మణం 3వ వర్థంతిని పురష్కరించుకుని స్థానిక ఘంటసాల వెంకటేశ్వరరావు చౌక్ వద్దగల ఎస్పి బాలసుబ్రమణ్యవ విగ్రహం వద్ద భాగవతుల శ్రీనివాస చక్రవర్తి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాగవతుల ఉమమహేశ్వరి, శ్రీపాద మారుతి ప్రసాద్, సువర్చల, భాగవతుల కళ్యాణచక్రవర్తి, కల్పనా, కందర్ప రవి, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

పాత పింఛన్ పునరుద్ధరణ చేస్తారా ? గద్దె దిగుతారా ?

విశాలాంధ్ర-మచిలీపట్నం : రాష్ట్ర వ్యాప్తంగా 2004 నుంచి అమలవుతున్న సీపీఎస్‌ను రద్దుచేసి పాత పింఛన్ పునరుద్ధరణ చేస్తారా ? లేక రాబోయే సాధారణ ఎన్నికల్లో గద్దె దిగుతారో తేల్చుకోవాలని ఎస్టీయూ నాయకులు తీవ్రంగా విమర్శించారు. సోమవారం స్థానిక లక్ష్మీ టాకీస్ వద్ద నుండి ఫ్యాక్టో నాయకుల ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్ ఎదుట నిరసన నిర్వహించారు. ఫ్యాక్టో నాయకులను పోలీసులు అరెస్ట్‌చేసి స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఎల్ సాయి శ్రీనివాస్ పోలీస్‌స్టేషన్‌లో ఉన్న ఫ్యాప్టో నాయకులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్, జీపీఎస్‌ను రద్దుచేసి పాత పింఛన్ విధానం పునరుద్ధరణ చేయాలని, ముఖ్యమంత్రి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ సీపీఎస్ రద్దు, పాత పింఛన్ పునరుద్ధరణ చేస్తానిని హామీ ఇచ్చారు కాబట్టి, తక్షణమే ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికే రాజస్తాన్, ఛతీస్‌ఘడ్, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, తదితర రాష్ట్రాలలో పాత పింఛన్ విధానం అమలు చేస్తున్నారని మన రాష్ట్రంలో ఎందుకు చేయకూడదో? సమాధానం చెప్పాలని ఆయన నిలదీశారు. ఈ రాష్ట్రంలో ఉండే 13 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల కుటుంబాలు మొత్తం 70 లక్షల ఓట్లు మీకు కావాలో ? లేదో ? తేల్చుకోవాలని డిమాండ్ చేశారు. కాబట్టి పాత పింఛన్ హామీ ఇచ్చిన ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేస్తూ నాటకీయంగా జిపిఎస్‌లు తీసుకునే రావడం మోసం చేయడమేనని దేనిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఇదే జరిగితే రాబోయే ఎన్నికలలో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర ఫైనాన్స్ సెక్రటరీ ఎం వి ఎస్ ఎన్ ప్రసాద్, ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ కొమ్ము ప్రసాద్, జిల్లా అధ్యక్షులు ఎం.వి శ్రీనివాస్, ఎస్టీయూ జనరల్ సెక్రటరీ పి.ఇమ్మానుయేలు, లంకేష్, లెనిన్‌బాబు, మట్ట రాజేష్, ఈవి రామారావు ఫ్యాక్టో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : విద్యుత్ సుంకం, ఇంధన సర్దుబాటు ఛార్జీల పేరుతో వైసీపీ ప్రభుత్వం ప్రజలపై వేసే భారాలను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ, సీపీఎం, సీపీఐ (ఎంఎల్) నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ, సీపీఎం, సీపీఐ (ఎంఎల్) మచిలీపట్నం కమిటీల ఆధ్వర్యంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ మచిలీపట్నం నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్ మాట్లాడుతూ వ్యవసాయానికి, ఇళ్లకు స్మార్ట్ మీటర్ల పేరుతో వేలకోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారని, ఈ స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రతి కుటుంబం నుండి 120 నెలల పాటు, నెలకి రూ.120 చొప్పున అదనంగా వసూలు చేయడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, ప్రజలందరూ ఈ స్మార్ట్ మీటర్ల విధానాన్ని వ్యతిరేకించాలని, స్మార్ట్ మీటర్ల విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఎం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఇంధన సర్దుబాటు చార్జీలు, ట్రూఅప్ ఛార్జీల పేరుతో గత నాలుగు సంవత్సరాలలో రూ.25 వేల కోట్ల భారం ప్రజలపై వేసిందని, వివిధ పేర్లతో యూనిట్‌కి రూ.2.89 మేర రేట్ పెంచిందని ఆయన అన్నారు. సీపీఎం మచిలీపట్నం నగర కమిటీ సభ్యులు సిహెచ్ జయరావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం జనం కళ్ళు కప్పి, కొత్త కొత్త రూపాలలో, మోసపూరిత పద్ధతుల్లో ప్రజలపై భారాలు వేస్తుందని, ప్రజలపై వేసే ఈ భారాలను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విద్యుత్ ఛార్జీల భారాలకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 26 తేదీ ఉదయం 10 గంటలకు కలెక్టర్ ఆఫీసువద్ద ధర్నా చౌక్‌లో జరిగే ధర్నాలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని వామపక్ష నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మచిలీపట్నం నగర కమిటీ సభ్యులు ఎండి యూనస్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నాయకులకు రేషన్‌లైజేషన్ జాబితా

విశాలాంధ్ర-మచిలీపట్నం : జిల్లా రెవెన్యూ అధికారి పి వెంకటరమణ సోమవారం కలెక్టరేట్లో తమ చాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, జిల్లాలో పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రతిపాదనల జాబితా రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. ఈ సమావేశంలో డిఆర్వో మాట్లాడుతూ రాబోయే సాధారణ ఎన్నికల సందర్భంగా ఓటర్లకు అసౌకర్యం కలగకుండా పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి కనీస సౌకర్యాలు కల్పించాలని, ఈ కార్యక్రమం యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బందరు ఆర్డిఓ ఇన్చార్జ్ /కే ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ బి శివ నారాయణ రెడ్డి, ఉయ్యూరు ఆర్డిఓ విజయ్ కుమార్, ముడ విసి రాజ్యలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, వివిధ నియోజకవర్గాల ఈఆర్వోలు, ఏ ఈ ఆర్ వో లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

'జగనన్నకు చెబుదాం' అర్జీలు పరిష్కరించండి

విశాలాంధ్ర-మచిలీపట్నం : జగనన్నకు చెబుదాం పెండింగ్ అర్జీలు నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ సోమవారం కలెక్టరేట్లో స్పందన నిర్వహించి డిఆర్వో పి వెంకటరమణ, కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ బి శివ నారాయణ రెడ్డిలతో కలిసి స్పందన నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలకు మెరుగైన పరిష్కారం కోసం "జగనన్నకు చెబుతాం" ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని అన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలు పరిష్కారానికి క్షేత్రస్థాయికి వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడి, సంతృప్తికరమైన పరిష్కార చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. జగనన్నకు చెబుదాంలో రీఓపెన్ మరియు అసంతృప్తి అర్జీలపై దృష్టి సారించాలన్నారు. విద్యార్థులకు బాల్యం నుండి పర్యాటక, చారిత్రక,ఆధ్యాత్మిక ప్రదేశాలు గురించిన అవగాహన కల్పించే లక్ష్యంతో జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో యువ టూరిజం క్లబ్ ను స్పందన మీటింగ్ హాల్లో కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా అమరావతి బోటింగ్ క్లబ్, విజయవాడ వారు స్పాన్సర్ చేసిన టోపీలు విద్యార్థులకు అందజేశారు. జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో లిసామూహిక ఎలుకల నివారణలి కార్యక్రమం పట్ల రైతులకు తగిన అవగాహన కల్పించేందుకు గోడపత్రికలు కరపత్రాలు కలెక్టర్ విడుదల చేశారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో జ్యోతి బసు, ముడా విసి రాజ్యలక్ష్మి, జిల్లా టూరిజం అధికారి ఫణి ధూర్జటి, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, డి ఆర్ డి ఎ పిడి పి ఎస్ ఆర్ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పరీక్షలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని పెదపూడి సచివాలయంలో అక్టోబర్ రెండో వారంలో నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య శిబిరానికి సంబంధించి వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి ఆయా కుటుంబాల ఆరోగ్యంపై ఆరా తీసుకుంటున్నారు. దీనిలో భాగంగానే సోమవారం మొవ్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం హెచ్ .వి. విజయ కుమారి పర్యవేక్షణలో ఏఎన్ఎం, ఆశ వర్కర్లు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి అవుట్ పేషెంట్ కార్డు అందజేశారు. ఈ కార్యక్రమాన్నిసచివాలయం వాలంటరీ కందులనాగరాజేశ్వరి సహకారంతో నిర్వహించిన పరీక్షలలో ఏఎన్ఎం. కే బుజ్జి, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

మొవ్వ ఐసీడీసీ ప్రాజెక్టులో సిబ్బంది భర్తీకి నోటిఫికేషన్

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మూడు మండలాల్లో నాలుగు అంగన్వాడి కేంద్రాల్లో సిబ్బంది నోటిఫికేషన్ సోమవారం విడుదల చేశారు. దరఖాస్తుదారులుపూర్తి వివరాలతో పూర్తి చేసిన దరఖాస్తులను అక్టోబర్ ఐదో తారీకు సాయంత్రం లోపు కార్యాలయంలో పనిచేసే సమయంలో అందజేయాలని సిడిపి ఓ పి.భానుమతి తెలిపారు. మొవ్వ మండలంలోని మంత్రి పాలెం2వ నెంబరు అంగన్వాడీ కేంద్రంలో కార్యకర్త (ఎస్సీ), పెదపూడి 4 వనెంబరు కేంద్రంలో సహాయకురాలు (బి సి బి), ఘంటసాల మండలం ఘంటసాల 1 వ నెంబర్ కేంద్రంలో సహాయకురాలు (ఓసి),, చల్లపల్లి మండలం చల్లపల్లి 2 వ నెంబరు (నారాయణ రావు నగర్) సహాయకురాలు(ఓసి) పోస్టులకు ప్రభుత్వ నిబంధనలను అనుసరించి దరఖాస్తులను అందజేయాలని సూచించారు. దీనికి సంబంధించిన వివరాలను సమీపంలోని క్లస్టర్ సూపర్వైజర్స్ వద్ద నుంచి సేకరించి కార్యాలయం పనిచేసే సమయంలోనే దరఖాస్తులు కార్యాలయానికి అందజేయాలని సిడిపిఓ భానుమతి వెల్లడి చేశారు.

విద్యాలయ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-గుడివాడ : రోటరీ క్లబ్ యువజనోత్సవాలలో పట్టణస్థాయిలో జరిగిన వివిధ ప్రతిభ పోటీలలో విద్యాలయ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు అన్ని అంశలలో ప్రథమ, ద్వీతీయ, తృతీయ స్థానాలు సాధించినట్లు పాఠశాల డైరెక్టర్లు బొప్పన వెంకటవిజయభాస్కర్, శాంతిలు తెలిపారు. సోమవారం స్థానిక విద్యాలయ పబ్లిక్ స్కూల్ అవరణలో విద్యార్థుల అభినందన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ మాట్లాడుతూ ఆదివారం జరిగిన పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు వకృత్వ పోటీలలో బొర్రా రేష్మశ్రీ, జానపద నృత్య విభాగంలో కసిరెడ్డి దుర్గసత్యప్రణవిశీర్షిక, కాగిత బుష్మి, మజ్జి జోషికమణి, తుమ్మలచర్ల దామినిశ్రీజ, భక్తుల. హాసిప్రియ, ఫ్యాన్సీ డ్రస్ విభాగంలో మూడెడ్ల ఆశ్రిత, కాగిత బుష్వి ప్రథమ స్థానాలు సాధించినట్లు ఇతర పోటీలలో బహుమతులు పొందినట్లు తెలిపారు.

చంద్రబాబు అరెస్టుతో రాష్ట్రం చీకటి : మాగంటిబాబు

విశాలాంధ్ర-గుడివాడ : చంద్రబాబు అరెస్టుతో రాష్ట్రం చీకటి మయంగా తయారైందని మాజీ ఎంపి మాంగటి వెంకటేశ్వరరావు(బాబు), మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావులు అన్నారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో నారా చంద్రబాబు అక్రమ అరెస్ట్ నిరసనగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో 13వ రోజు రిలే నిరహరదీక్షలను తెలుగు మహిళాలుచే అధ్వర్యంలో నిర్వహించారు. దీక్షలు చేస్తున్న నాయకులకు పట్టణ, రూరల్, నందివాడ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు వాసే మురళీ, దానేటి సన్యాసిరావులు పూలమాలలు వేసి దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాగంటి, రావిలు మాట్లాడుతూ దళితుల ద్రోహి జగన్‌మోహనరెడ్డి అని తెలంగాణ నాయకుడు మోతుపల్లి నరసింహులన్నారు. తొలుత తెలుగు మహిళాలు మోకాలపై నిలబడి నిరసన తెలుపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు సాయిన పుష్పవతి, యర్లగడ్డ సుధారాణి, గోర్ల శ్రీలక్ష్మి, మదాల సునీత, కొల్లి రమ్య, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు గోవాడ శివా, నాయకులు కాకర్ల సురేష్, షయ్యద్ జబీన్, తోట రాధిక, మసిముక్కు దుర్గ, బోర్ర శాంతి, పద్మావతి, ఝాన్సీరాణి, దివ్యచౌదరి, సుష్మ తదితరులు పాల్గొన్నారు.

అసత్యాలు ప్రచారం చేస్తూ పైశాచిక అనందం : రావి

స్కిన్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో అవినీతి జరిగిందని అసత్యాలు ప్రచారం చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్న వైసిపి ప్రభుత్వం ఇది మీ అనందం కొంత కాలం మాత్రమే ఉంటుందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం పట్టణంలో టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోకవరపు సునీల్‌తో కలసి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ స్కిన్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో అవినీతి జరిగిందని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టు చేయడం దారుణమన్నారు. ఈ విషయంలో ప్రజలకు పూర్తిగా అవగాహన కలిగించేందుకు పూర్తి వివరాలతో కరపత్రాలను పట్టణంలో ఇంటింటికి పంచుతూ ప్రచారం నిర్వహించమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పోలాసి ఉమా, రమేష్‌చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన నాయకుల ఒకరోజు రిలే దీక్ష

విశాలాంధ్ర-కృత్తివెన్ను : తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ టిడిపి, జనసేన నాయకులు ఒకరోజు రిలే దీక్ష కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని పల్లిపాలెంలో 216 జాతీయ రహదారి ప్రక్కన రిలే నిరసన కార్యక్రమం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ఒడుగు తులసిరావు, నెక్కంటి విజయ భాస్కరరావు, నాగిడి చెన్నకేశవరావు, మోకా రామకృష్ణమ్మ, పులగం చిన్నబ్బులు, సీతాల తాతాజీ, మానేపల్లి శ్రీనివాసరావు, జనసేన పార్టీ నాయకులు కూనసాని నాగబాబు, కొప్పునీడి శేషు తదితరులు పాల్గొన్నారు.

కొండచరియలు విరిగిపడిన ప్రదేశంలో పనుల పరిశీలన

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కొండచరియలు విరిగిపడిన ప్రదేశంలో పనులను పరిశీలించారు. సోమవారం టెక్నికల్ కమిటీ నిపుణులు ఆర్.కొండలరావు ఆధ్వర్యంలో టెక్నికల్ సభ్యులు కొండచరియులుపడినప్పుడు తీసుకోవాల్సిన పనుల పై నిపుణులైన విజయవాడ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీ సివిల్ డిపార్ట్మెంట్ డీన్ ప్రొఫెసర్ పాండురంగా రావు, రమేష్ కుమార్, పి త్రిమూర్తి రాజు, ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్లు తో కలిసి ఇటీవల కొండ చరియలు పడిన ప్రదేశంలో జరుగుచున్న పనులను పరిశీలించారు. అనంతరం రక్షణా చర్యలు తీసుకునేందకు అవసరమైన చర్యలు, ఈ ప్రదేశములో శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టాలని, అందుకు అవసరమగు తుది డిజైన్ను తయారు చేసి నాలుగు రోజులలో పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్లు కెవిఎస్ కోటేశ్వర రావు, లింగం రమాదేవి, ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

రాక్షస పాలన అంతమే మా మహిళల ధ్యేయం

విశాలాంధ్ర-పమిడిముక్కల: రాష్ట్రంలో జగనాసురిడి పాలన అంతమమే మా ధ్యేయమని మద్రివాడ, గోపువానిపాలెం గ్రామాల మహిళలు చంద్రబాబు అక్రమ అరెస్ట్ కి నిరసనగా మౌన దీక్ష చేపట్టారు.సోమవారం సదరు గ్రామస్తుల మహిళలు దీక్ష లో 'బాబుతో నేను ' ని నినాదాలు చేశారు.అనంతరం పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వర్ల కుమార రాజా దీక్ష లో ఉన్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో బిసి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకీ గురుమూర్తి రాష్ట్ర పెరిక సంఘ నాయకులు కందిమళ్ళ సుబ్రహ్మణ్యం తెలుగు రైతు వల్లూరి పల్లి గణేష్ తెలుగు మహిళ మైనేని ఇందిర తెలుగు దేశం పార్టీ నాయకులు ఆర్.శ్రీనివాస రావు కార్యదర్శి కె.బాబ్జి గొట్టిపాటి లక్ష్మీ దాస్ జక్కా శ్రీనివాస రావు యం.వి.సుబ్బయ్య మేరుగ చిన కోటయ్య నాయుడు జనసేన నాయకులు మేరుగ సురేష్ కుమార్ వై.రాజేంద్ర ప్రసాద్ గుండె రమేష్ మైనేని శ్రీనివాసరావు మద్రివాడ సర్పంచ్ వి.ప్రాన్సీస్ గోపువానిపాలెం సర్పంచ్ భూషయ్య అన్నే రమణ కార్యకర్తలు పాల్గొన్నారు.

పాత పింఛన్ విధానాన్ని రైల్వే ఉద్యోగులకు అమలు చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రైల్వే ఉద్యోగులు,కార్మికులకు పాత పెన్షన్ పద్ధతినే అమలు చేయాలని దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ జనరల్ కార్యదర్శి మర్రి రాఘవయ్య డిమాండ్ చేశారు. సోమవారం విజయవాడ డివిజన్ ఎంప్లాయిస్ సంఘ్ అధ్వర్యంలో రైల్వే స్టేడియంలో నిరసన సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ రైల్వేలో సరైన రక్షణ చర్యలు లేక రోజూ ఇద్దరు చొప్పున కార్మికులు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీవితమంతా పనిచేసినా రైల్వే కార్మికులు రిటైరయ్యాక గ్యారంటీగా పింఛన్ ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అన్నారు. రైల్వేలో ఎంతో కష్టపడి ప్రకృతికి విరుద్ధంగా పనిచేసే పదవీ విరమణ చేసిన వారికి పెన్షన్ గ్యారెంటీ లేకుండా పోయిందన్నారు. నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ రైల్వే మెన్ డిమాండ్ మేరకు అప్పటి రైల్వే మంత్రులు పాత పెన్షన్ స్కీమును కొనసాగించడా నికి, జాతీయ పెన్షన్ నుండి రైల్వేలను మినహాయించాలని ప్రభుత్వానికి ప్రతిపాద నలు పంపారని కానీ ఆ మంత్రుల ప్రతిపాదనలపై కేంద్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరించి చర్య తీసుకోకపోవడం విచారకరమని అన్నారు.పెన్షన్ రివ్యూ కమిటీ చైర్మన్ కు ఓల్డ్ పెన్షన్ ఆవశ్యకతను వివరిస్తూ తాము అనే లేఖలు రాయటం జరిగిందన్నారు.కేంద్ర తక్షణం స్పందించకుంటే తరువాత జరిగే సమ్మెలకు కేంద్రమే బాధ్యత వహించవలసి ఉంటుందని హెచ్చరించారు. ఈ సభలో ఏ జి ఎస్ భరణి భాను ప్రసాద్, అధ్యక్షులు ఆకుల రాఘవేంద్ర కార్యదర్శి ఆమంచి వెంకటేశ్వరావు, యడ్ల నాగేంద్రబాబు, ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ రైల్వే ఉద్యోగుల సంఘం జనరల్ కార్యదర్శి గుటాల పాపారావు,ఓబిసి అసోసియేషన్ డివిజన్ కార్యదర్శి అర్జున్ రావు, వర్క్ షాపు కార్యదర్శి గద్ద సురేష్ గుంటూరు డివిజనల్ సెక్రటరీ రమణయ్య, సిడబ్ల్యూ.సి మెంబర్లు శ్రీనివాస్, రమేష్ డిప్యూటీ డివిజనల్ కార్యదర్శి రాజబాబు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

బ్యాక్టీరియాతో అనర్థాలపై అవగాహన

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ వి ఎస్ .ఆర్ .ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల, బయోటెక్నాలజీ శాఖ ఆధ్వర్యంలో సోమవారం శ్రీ మండవ కనకయ్యజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బ్యాక్టీరియా వలన ఏర్పడేవ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సబ్బినేని సాంబశివరావు అధ్యక్షతన నిర్వహించారు .ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కళాశాలబయోటెక్నాలజీ రెండవ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు బ్యాక్టీరియాతో వచ్చే సీజనల్ వ్యాధుల గురించి, వాటి నివారణకు తీసుకోవలసిన తగు చర్యల గురించి మరియు యాంటీబయోటిక్స్ మందుల వాడకం గురించి ఆ మందులు నిరుపయోగంగా లేదా డాక్టర్ సలహా లేకుండా వాడడం వల్ల వచ్చేటటువంటి అవాంఛితమైనటువంటి పరిణామాలు గురించి వివరించారు.. ఈ సందర్భంగా బయోటెక్నాలజీ శాఖాధిపతి డాక్టర్ కే వసుధ మాట్లాడుతూ యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ గురించి వివరించడం జరిగింది. యాంటీబయటిక్ రెసిస్టెన్స్ వల్ల మానవులు అన్ని రకాలైనటువంటి ఇన్ఫెక్షన్స్ కి బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్స్ కి గురవడం వ్యాధి నిరోధకతను చూపించలేకపోవడం గురించి అవగాహన కల్పించారు.

In The Court of the XII Addl District Judge at Vijayawada
MVOP 417/2019

Between :
Inumurthi Vara Lakshmi and 2 Others
- Petitioners
And
G. Subramanyam and 2 Others
- Respondants
Respondant No: 1
Gera Subramanyam S/o. Yedukondalu
R/o. D.No: 15/207/29, Anandapeta, Manchilipatnam, Krishna Dist, Chilakalapudi, Machilipatnam **Driver at Car AP 16 WX TR 2458**

పై నెంబరు **MVOP** లో 1వ రెస్పాండెంట్ అయిన మీకు పై **MVOP** సమన్లు పంపగా తీసుకొనక కాల యాపన చేయుచున్నందున ఈ పేపర్లు ప్రకటన ద్వారా సదరు **MVOP** సంగతులు తెలియచేయవలసి నదిగా పై కోర్టువారు ఆదేశించియున్నారు. కావున **ది.06-10-2023వ తేదీన ఉదయం 10.30ని॥లకు** పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని లేదా మీ న్యాయ వాది ద్వారా గాని హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరని ఇందుమూలముగా తెలియచేయటమైనది.

వాయిదా తేది : 06-10-2023
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

V. Rayappa, B.A.,B.L., Advocate,
RCM Church Road,
Mogalrajpuram
Vijayawada - 520010
Cell : 9848273973

Vijayawada
25-09-2023

కేరీర్ గైడెన్స్‌పై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర- కూచిపూడి : మొవ్వవిఎస్సార్ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో కెరీర్ గైడెన్స్ సెల్, డిపార్ట్మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ సంయుక్తంగా ఐ .క్యు .ఏ.సి. ఆధ్వర్యంలో బీఎస్సీ, బిఏ, బీకాం విద్యార్థులకు కెరీర్ ఆపర్చునిటీస్ విత్ రెస్పెక్ట్ టుఇంటెన్షిప్ అనే అంశంపై సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విషయాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ మాధవి విలేకరులకు తెలిపారు .ఈ కార్యక్రమాన్ని గుంటూరు పెరల్ల్యాబ్స్ సహకారంతో నిర్వహించారు . ముఖ్య అతిథిగా డాక్టర్ ఇమ్రాన్ ఉల్లా ఖాన్, (పెరల్ల్యాబ్స్ గుంటూరు) మాట్లాడుతూ బి.ఏ విద్యార్థులు కంప్యూటర్ స్కిల్స్.లోఎమ్మెస్ ఆఫీస్ నేర్చుకోవడం ద్వారా డిగ్రీ తోనే ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందవచ్చని తెలియజేశారు. బి.ఎస్.సిలైఫ్ సైన్సెస్ నందు కరోనా తర్వాత ఉపాధి అవకాశాలు పెరిగినట్లు వివరించారు. ఈ సందర్భంగా తమ సంస్థలో కల వివిధ ఉపాధి కోర్సుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ డాక్టర్ మల్లేశ్వరమ్మ, నాక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎల్వీ కృష్ణారావు ,డాక్టర్ కృష్ణమోహన్ డాక్టర్ కే వసుధ ఆర్ వెంకయ్య డాక్టర్ ఎంసుందరరావు,జి. సురేష్ ,బి రఫియా లతో పాటు అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

10న త్రి శక్తి పీఠాలకు ప్రత్యేక రైలు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : భారతీయ రైల్వే ఉలా రైల్ అధ్వర్యంలో భారత్ గౌరవ్ రైల్ పథకం కింద మహాలయ అమావాస్యకు,త్రి శక్తి పీఠ యాత్రలకు ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు ట్రావెల్ టైమ్స్ డైరెక్టర్ విఘ్నేష్,ట్రైన్ మేనేజన్ విజయ్‌కుమార్ తెలిపారు.సోమవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వాటి వివరాలను వెల్లడించారు.అక్టోబర్ 10న మహాలయ అమావాస్య ప్రత్యేక రైల్ ప్రయాగ, వారణాసి, గయ, అయోధ్య, హరిద్వాం, ఢిల్లీ, మధుర, ఆగ్రాల మీదుగా నడవనుందన్నారు. దారి పొడువునా యాత్ర విశేషాలను వివరించేందుకు పీఏ సిస్టమ్స్, సీసీటీవీ కెమెరాలు, కోచ్ సెక్యూరిటీ, టూర్ మేనేజర్‌లు,ట్రావెల్ ఇన్సూరెన్స్, హోటల్‌లు,సందర్శనా,రవాణా సదుపాయాలు కలవన్నారు.దక్షిణ భారత భోజనం సహా వివిధ రకాల సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు.స్లీపర్ క్లాస్‌కు రూ.22,300, స్లీపర్ (ఎకానమీ)కి .26,800,థర్డ్ ఏసీ (స్టాండర్డ్) రూ.36, 950 /-గా నిర్ణయించామన్నారు.అలాగే అక్టోబర్ 27న త్రి శక్తి పీఠ్ యాత్రా రైల్ కోల్‌కతా,కామాఖ్య, పూరి,భువనేశ్వర్ మీదుగా మరో రైలు నడవనుందన్నారు.ఈ రైలు కోలకత్తా,కామాఖ్య, పూరి, భువనేశ్వర్ మధ్య వెళ్ళతుందన్నారు.నాలుగు శక్తి పీఠాలను సందర్శించనున్న ఈ రైలు కోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి భక్తులు రావచ్చన్నారు.ఈ రైలు మదురైలో బయలుదేరి గూడూరు,నెల్లూరు,ఒంగోలు,చీరాల,విజయవాడ మీదుగా రాజమండ్రి,విశాఖపట్నం మీదుగా వెళ్ళుతుందన్నారు. దీనిలో ధరలు స్లీపర్ (బడ్జెట్) రూ.18,900, స్లీపర్ (ఎకానమీ) రూ.23,800, థర్డ్ ఏసీ (స్టాండర్డ్) 28,100 గా నిర్ణయించామన్నారు.ఇతర వివరాల కోసం ఉఉఉ తీఖఅశ్రీశీబతీఱంఎ.ఏశీఎలో సంప్రదించాలని సూచించారు.

స్వరరాగరంజితం చిత్ర గీతాలాపనం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : స్వరఝరి సాంస్కృతిక సేవా సంస్థ(ఒంగోలు) ఆధ్వర్యంలో కౌతాపూర్ణానందం కళావేదికపై జరిగిన సినీ సంగీత విభావరి స్వరరాగరంజితంగా జరిగింది. గాయనీ గాయకులుగా అంజుస్వామి, పద్మశ్రీ, బాలాజీ, పూర్ణచంద్రరావు, రంగనాథం తదితరులు నాటి నేటి మేటి చిత్రాలలోని పాటలను రస రమ్యంగా పాడి వినిపించారు. సమితి అధ్యక్షురాలు తాళ్ళూరి శ్రీదేవి, ఉపాధ్యక్షులు ఎస్.కె అంజిబాబు, ఆర్గనైజర్ డి కోటేశ్వరరావు, గౌరవ సలహాదారు ఎ అశోక్ తదితరుల నేతృత్వంలో తాళ్ళూరి రవి పర్యవేక్షించారు. చింతకాయల చిట్టిబాబు గాయనీ గాయకులను అభినందించి సమితి సభ్యులను ప్రశంసిస్తూ ప్రసంగించారు.

కూలిదండు మహాప్రదర్శనలో జిల్లా నాయకులు

విశాలాంధ్ర-విజయవాడ : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 22వ మహాసభలు సందర్భంగా బాపట్లలో సోమవారం నిర్వహించిన కూలిదండు మహాప్రదర్శనలో ఎన్టీఆర్ జిల్లాకు చెందిన వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో సీపీఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ కోటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు య.నరసింహారావు, చిలుకూరు వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు, జిల్లాల్లో వ్యవసాయ శ్రామికులు గ్రామీణ ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

అరెస్టులతో గొంతు నొక్కలేరు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అరెస్టులతో గొంతు నొక్కలేరని, బెదిరింపులతో పాలన సాగించలేరని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. సోమవారం విజయవాడ పటమటలోని ది ఆటోమొబైల్ టెక్నాషియన్స్ అసోసియేషన్‌లో హాలులో నిర్బంధం చేసిన అంగన్వాడీలను ఆయన పరామర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడలో నెల 25వతేదీన జరగనున్న అంగన్వాడీల మహాధర్నాను భగ్నం చేసేందుకు ప్రభుత్వం, పోలీసులు అమలు చేస్తున్న నిర్భంధాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. తమ సమస్యల పరిష్కారానికి శాంతియుతంగా ధర్నాకు వెళ్తున్న అంగన్వాడీల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందించడం, రైల్వే స్టేషన్, బస్టాండ్‌లలో పోలీసులను మోహరించి అంగన్వాడీలను అడ్డుకోవడం రాజ్యాంగ వ్యతిరేకమన్నారు. పౌరస్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వం పౌరుల వినతులను, విజ్ఞాపనలను తిరస్కరించాలనుకోవడం బాధకరమన్నారు. ప్రజల సమస్యలను వినే ఓపిక జగన్ ప్రభుత్వానికి లేకపోవడం విచారకరమన్నారు. పాదయాత్ర చేసి అధికారంలోకి వచ్చిన తరువాత జగన్ ప్రజా వ్యతిరేకంగా నడవడం విచిత్రంగా ఉందన్నారు. ప్రజల్లో తీవ్ర వ్యతిరేక కనబడుతోంది, సామాన్య ప్రజలు జగన్ పాలనతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వాలంటీర్లను చూసి ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వ విధానాలపై వ్యతిరేకంగా మాట్లాడినా, గొంతెదిన వారి సంక్షేమ పథకాలకు తూట్లు పొడుస్తున్నారని తెలిపారు. ధర్నా చౌక్ పెట్టిందే ధర్నా చేసుకోవడానికి అక్కడ కూడా వారికి అనుమతిలేదంటే ఇక మన రాష్ట్రంలో హిట్లర్ పరిపాలన సాగుతోందని అన్నారు. ఇది అప్రజాస్వామికమన్నారు. అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసీ నగర ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు, కార్యదర్శి కొట్టు రమణరావు, మహిళా సమాఖ్య నగర ప్రధాన కార్యదర్శి పంచాదర్ల దుర్గాంబ, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు పీ.ప్రసాద్ తదితరులు సంఘీభావం తెలిపారు.

అధికారులు సమన్వయంతో
ఏర్పాట్లు పూర్తి చేయాలి

జిల్లా ఇన్‌చార్జి మంత్రి తానేటి వనిత

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఈ నెల 29వ తేదీన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్ఆర్ వాహన మిత్ర పథకానికి హాజరు కానున్న దృష్ట్య అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి తానేటి వనిత అన్నారు. విజయవాడలోని భవానీపురం షాదీఖానాలో జరిగే వైఎస్ఆర్ వాహన మంత్రి కార్యక్రమ ఏర్పాట్లుపై స్థానిక కలెక్టర్ కార్యాలయంలో మంత్రి సోమవారం ప్రజాప్రతినిదులు, అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఫోటో కాల్ ప్రకారం వేదికపై సీటింగ్ ఏర్పాట్లు చూడాలని, రోడ్డు మార్గాన సభాకు వచ్చే సీఎం కార్యక్రమానికి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. రూట్ మ్యాప్ సిద్ధం చేసుకుని అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. జిల్లా నలు మూలల నుంచి లబ్ధిదారులు ముందుగానే సభ కార్యక్రమానికి చేరుకునేలా ఏర్పాట్లు చేయాలని రవాణా శాఖాధికారులను ఆదేశించారు. స్వయం సహాయ సంఘాలు, ఆటో, టాక్సీ యూనియన్, అసోసియేషన్ నాయకులు, సభ్యులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు తలసిల రఘురాం, రుహుల్లా, ఎమ్మెల్యేలు ఎం.విష్ణువర్ధన్, వీ.శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, నగర మేయర్ భాగ్యలక్ష్మి, విజయవాడ తూర్పు నియోజక వర్గం వైసీపీ ఇన్‌చార్జి దేవినేని అవినాష్, జేసీ డాక్టర్ పీ.సంపత్‌కుమార్, వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డీటీసీ పురేంద్ర, డీసీపీ విశాల్ గున్ని, కనకదుర్గ ఆలయ చైర్మన్ రాంబాబు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

మేయర్ భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ప్రజా సమస్యల పరిష్కార వేదికగా అయిన స్పందన కార్యక్రమంలో వచ్చిన విజ్ఞప్తులకు సంతృప్తికర పరిష్కారాలు అందించాలని, సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని నగర మేయర్ ఆర్.భాగ్యలక్ష్మి, నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సూచించారు. నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలకు నిర్దిష్ట గడువులోపు పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.పీ.రత్నావళి, సిటీ ప్లానర్ ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ డీ.వెంకటలక్ష్మి, ఎస్ఇ డీ.నరసింహమూర్తి, ఏడీహెచ్ శ్రీనివాసు, ఎస్టేట్ ఆఫీసర్ టీ.శ్రీనివాస్, మేనేజర్ బీ.శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

క్లీన్ విజయవాడకు కృషి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరాన్ని క్లీన్ విజయవాడగా చేయడంలో పారిశుద్ధ్యం మెరుగుకు ప్రజా ప్రతినిధులు, అధికారుల మధ్య సమన్వయం ఉండాలని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. స్థానిక 38వ డివిజన్ విధ్యాధరాపురంలోని కుమ్మరిపాలెం సెంటర్ దళవాయి సుబ్బరామయ్య నగర పాలక సంస్థ ఉన్నత పాఠశాల వద్ద నిర్మిస్తున్న కాల్వర్ట్‌ను సోమవారం కమిషనర్ పరిశీలించారు. ఇక నుండి ఉదయం పారిశుధ్య పనులు, మధ్యాహ్నం గ్యాంగ్ వర్క్‌లను ఆకస్మికంగా తనిఖీ చేస్తానని తెలిపారు. ఈ పర్యటనలో సచివాలయాల కార్యదర్శులు, ఇనస్పెక్టర్, సూపర్వైజర్, ఎంహెచ్‌ఓలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి సమిష్టిగా ముందుకు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : పట్టణీకరణ చుట్టూ ఉన్న సంక్లిష్ట సమస్యలను సమిష్టిగా పరిష్కరించడానికి నగరాలకు వేదికగా అర్బన్ షిఫ్ట్ ఆసియా ఫోరమ్ 2023 ఉపయోగపడుతుందని నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ కేవీ.సత్యవతి పేర్కొన్నారు. అర్బన్ షిఫ్ట్ ఆసియా ఫోరమ్ దేశాల్లో ప్రాంతీయ నగరాల మధ్య జ్ఞానాన్ని పెంచేందుకు, నగరాల సామర్థ్యం పెంపొందించడం ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని ఆమె తెలిపారు. ఆసియా దేశాల్లో ప్రదర్శిస్తున్న అర్బన్ షిఫ్ట్ ఆసియా ఫోరమ్ 2023లో విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశాలతో వీఎంసీ తరుపున అదనపు కమిషనర్ కేవీ.సత్యవతి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సోమవారం న్యూఢిల్లీలో జరిగిన ఈ ఫోరమ్ సెప్టెంబర్ 25 నుండి 28 సెప్టెంబర్ వరకు జరుగుతుందని, ఇందులో ఇండియా, చైనా, ఇండోనేషియా, ఆసియా దేశాల నుండి 150కిపైగా ప్రముఖులు పాల్గొటున్నారని తెలిపారు. ఆసియా ప్రాంతంలో పట్టణీకరణకు అవకాశాలు, సవాళ్లు అనే అంశంపై తొలిరోజు చర్చ జరిగిందిని, ఈ కార్యక్రమంలో ఆయా దేశాల ప్రతినిదులు అమూల్యమైన అభిప్రాయాలను పంచుకోవటం జరిగిందని ఆమె తెలిపారు.

సీపీఐ పోరాటాలతోనే రోడ్డు మరమ్మతులు

ప్రభుత్వానికి సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): చనుమోలు వెంకట్రావు ఫ్లై ఓవర్ పై గుంతలను పూడ్చి రోడ్డు మరమ్మత్తు చేసేందుకు అనుమతులిచ్చిన ప్రభుత్వ అధికారులకు సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. ఫ్లైఓవర్‌పై రోడ్డు వేసిన తరువాత సందర్శించిన ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డుపై భారీఎత్తున గుంతలు పడటంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. రోడ్డు ప్రమాదాల్లో కొందరు మృత్యువాతపడగా, అనేక మంది గాయలపాలైయ్యారని తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని సీపీఐ గత కొన్ని నెలలుగా అనేకసార్లు ఉద్యమం చేసిందని గుర్తు చేశారు. ఎట్టకేలకు ఫ్లై ఓవర్ పై రోడ్డు వేసినందుకు సీపీఐ నగర సమితి తరపున అభినందనలు తెలియజేశారు.ఎట్టకేలకు ఫ్లైఓవర్‌కు మరమ్మతులు చేసి ప్రజల ఇబ్బందులను తీర్చినందుకు సంబంధింత అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

కమ్యూనిస్టు పార్టీకి స్థానికులు అభినందనలు: ప్రజాసమస్యలను వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తూ నిత్యం పోరాటాలు చేస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులను స్థానికులు అభినందించారు. జక్కంపూడి వాసులు, వాహనదారులు, బ్రిడ్జి పరిసర ప్రాంతాలలోని నివాసితులు హర్షం వ్యక్తం చేశారు.

శరన్నవరాత్రి ఉత్సవాలు విజయవంతం చేయండి

డిప్యూటీ సీఎం, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు, జిల్లా ఇంచార్జి మంత్రి తానేటి వనిత

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : భక్తులకు ఎలాంటి లోటుపాట్లు కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, జిల్లా ఇంచార్జి, హోంమంత్రి తానేటి వనిత అధికారులను ఆదేశించారు. అక్టోబర్ 15వ తేదీ నుండి 23వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు నిర్వహించే ఉత్సవాలకు చేపడుతున్న ఏర్పాట్లుపై సోమవారం విజయవాడలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో దేవాదాయ, రెవిన్యూ, పోలీస్, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, నగర పాలక సంస్థ, విద్యుత్ శాఖాధికారులతో వారు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. భక్తుల మనోభావాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు ఉండాలని, ఘాట్ రోడ్డులో కొండచరియలు విరిగి పడకుండా ఇప్పటికే దేవస్థానం పటిష్ట చర్యలు తీసుకున్నప్పటికీ ముందస్తు జాగ్రత్తగా మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యుత్‌కు అంతరాయం లేకుండా అదనపు జనరేటర్లను, ప్రత్యేక పవర్ లైన్ ఉండేలా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని విద్యుత్ శాఖాధికారులను ఆదేశించారు. ఉత్సవాల్లో చిన్నారులు తప్పిపోకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు మాట్లాడుతూ ఆలయ అధికారులతో సమన్వయం చేసుకొని చిట్టచివరి భక్తుని వరకు అమ్మవారి దర్శనం కలిగేలా జిల్లా యంత్రాంగాన్ని సమన్వయం చేస్తున్నామన్నారు. ఆలయ ఈవో భ్రమరాంభ మాట్లాడుతూ ఈ ఉత్సవాలలో అమ్మవారు 9 అవతారాలలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారన్నారు. అక్టోబర్ 15వ తేదీ ఆదివారం శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారి అలంకారంతో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయన్నారు. అక్టోబర్ 20న మూలా నక్షత్రం సరస్వతి అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్న అమ్మ వారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున సీఎం వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారన్నారు. అక్టోబర్ 15 నుండి 23 వరకు నిర్వహించే శరన్నవరాత్రి ఉత్సవాల్లో ప్రతిరోజు సుమారు 50,000 మంది భక్తులు అమ్మవారి దర్శనం చేసుకుంటారని మూలా నక్షత్రం రోజున 1,50,000 నుండి రెండు లక్షల మంది భక్తులు విచ్చేసే అవకాశం ఉందన్నారు. భక్తులకు త్రాగునీటిని నగరపాలక సంస్థ ఏర్పాటు చేయాలన్నారు. ప్రసాదం కౌంటర్లు కొండపైన హోం టర్నింగ్ వద్ద ఒక కౌంటర్ మొత్తం 12 ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు శ్రీనివాస్, విష్ణువర్ధన్, సీపీ కాంతి రాణా టాటా, ఎమ్మెల్సీ రుహుల్లా, నగర మేయర్ భాగ్యలక్ష్మి, ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ రాంబాబు, జాయింట్ కలెక్టర్ డా.పి. సంపత్ కుమార్, మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, వైసీపీ తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ దేవినేని అవినాష్ పాల్గొన్నారు.

సఫాయి కార్మికుల సేవలు అజరామరం

పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్

విశాలాంధ్ర-విజయవాడ : రాష్ట్రంలోని పల్లెలు, పట్టణాలు గుణాత్మక అభివృద్ధిని సాధించడంలో పారిశుద్ధ్య కార్మికుల శ్రమ గొప్పదని పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి రాజశేఖర్ కొనియాడారు. పారిశుద్ధ్య కార్మికుల కృషిని, త్యాగాలను గుర్తిస్తూ వారి సంక్షేమానికి, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తున్నదన్నారు. సోమవారం తాడేపల్లిలో పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి, పురపాలక, పట్టణాభావృద్ధి శాఖ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ సఫాయి కార్మికులంతా వేకువజామునే పల్లెల్లో, పట్టణాల్లో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని శుభ్రం చేస్తూ. ఇంటింటికీ తిరిగి చెత్తను సేకరించి. డంపింగ్ యార్డుకు చెత్తను చేరవేసి స్వచ్ఛతలో భాగస్వాములవుతున్నారని చెప్పారు. ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర వెలకట్టలేనిదన్నారు. పారిశుద్ధ్య కార్మికులు లేనిదే సమాజం మనుగడ లేదన్నారు. సఫాయి కార్మికుల ఆత్మ గౌరవాన్ని పెంపొందించి సమాజంలో అందరితో సమానంగా జీవించేటట్టుగా ప్రజలందరి ఆలోచనలో మార్పురావల్సిన అవసరం ఉందన్నారు. సఫాయి కార్మికులు సమాజానికి ఎంతో విలువైన వాళ్ళని, అటువంటి వారి యోగ క్షేమాలను ప్రతి ఒక్కరు గుర్తించినప్పుడే వారి ఆత్మ గౌరవానికి విలువ ఇచ్చినట్టు అవుతుందని రాజశేఖర్ స్పష్టం చేశారు. తర తరాలుగా కష్టజీవి శ్రమతోనే ఈ ప్రపంచంలో సంపద సృష్టి జరుగుతున్నదని, మహోన్నతమైన విశ్వమానవ సౌధానికి సఫాయి కార్మికుల త్యాగాలే పునాదిరాళ్లని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండి. గంధం చంద్రుడు ప్రశంసించారు. సఫాయి కార్మికుల పిల్లల భవిష్యత్తు కోసం ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. సఫాయి కార్మికుల పిల్లలు అదే వృత్తిలో కొనసాగకుండా ఉన్నత చదువులు చదివే విధంగా చేయాలన్నదే తమ కార్పొరేషన్ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కార్మిక సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నదన్నారు.సఫాయి కర్మచారి ఆందోళన్ నిర్వాహకులు బెజవాడ విల్సన్ మాట్లాడుతూ సమాజంలో లోపాలు, హెచ్చు తగ్గులవల్ల కుల వ్యవస్థ జాడ్యం ఇంకా పట్టిపీడిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య కార్మికులంటే ఒక కులానికి చెందిన వారే అన్న భావన ఉండడం వల్లే సమాజంలో రుగ్మతలు ఏర్పడు తున్నాయన్నారు. ఎస్ సి కార్పొరేషన్ ఎండి చిన్నరాముడు, పంచాయితీరాజ్ అదనపు కమిషనర్ సుధాకర్ , సఫాయి కర్మచారి ఆందోళన్ ప్రతినిధి దీప్తి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన 84 మంది సఫాయి కార్మికులను ఈ సందర్భంగా సత్కరించారు.

ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి

ఎన్.టి.ఆర్. జిల్లా, జి.కొండూరు మండలం, జి.కొండూరు గ్రామ కాపురస్తులు **మోపిదేవి గోపికృష్ణ**, తండ్రి **సాంబశివరావుకు** మైలవరం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, జి.కొండూరు గ్రామంకి చెందిన **ఆర్.ఎస్.నెం : 329/7ఎ, 329/7బి** దాఖాలా **య.0.50**సెంట్లు మెరక భూమి డాక్యుమెంట్ నెం **:6748/2015**, ఒరిజినల్, లింక్ డాక్యుమెంట్ **ది.23-09-2023** తేదీన మైలవరం నుండి జి.కొండూరు బైక్ పై వెళుతున్న సమయంలో మార్గమధ్యలో పోయినవి. కావున ఆచూకి తెలిసిన వారు ఈ క్రింది అడ్రసుకు తెలియపరచగలరు.

మోపిదేవి గోపికృష్ణ, తండ్రి సాంబశివరావు,
జి.కొండూరు గ్రామ & మండలం
ఎన్.టి.ఆర్.జిల్లా
సెల్ : 9966433652

BEFORE THE HON'BLE ANDHRA PRADESH STATE CONSUMERS DISPUTES REDRESSAL COMMISSION AT VIJAYAWADA
F.A.No.396 OF 2023

Between:
G.K.Saijana W/o.V.Subbarama Sivaiah, R/o. Srinagar Colony, Chitoor -517001 **- Appellant/Complainant**
AND
R2) The Authorized Person,
M/s. Radha Madhav Automobiles Pvt Ltd., Dr.No.4-151, A.P. Seeds Corporation, NH-5, Prasadampadu, Vijayawada Rural Mandal, NTR District **... Opp.Partie/ Respondent No.2**

Please take notice that the above First Appeal is posted to **31/10/2023,** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Commission on **31/10/2023, by 10:30 A.M.,** in person or through an Advocate to answer the claim filing which the matter will be heard and decided in your absence.
(By order of the Hon'ble Commission)

Madhava Kumar Mandavelli
Venkateswara Rao Satuluri,
Advocates
Dr.No.2-11, Yalala Bazar,
NUNNA-521212
9849304162 /9491733832
Madhavakumar19@gmail.com

Nunna , Dt.25-09-2023

IN THE COURT OF THE HON'BLE V ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA
E.P.No.2296/2018 IN A.O.P. No.606/2014

Between:
M/s. Shriram Transport Finance Co. Ltd., Rep. by its Authorized Signatory **- DHR/Claimant**
Vs
Bharathi Talupula
Venkateswara Rao Malladi
- JDRs/Respondents

NOTICE TO JDR 1&2/ RESPONDENT

Bharathi Talapula W/o Siva Kumar Dr.No 21-175-7, Dyana Mandir Road, Ramvarapadu, Vijayawada, Andhra Pradesh-521108
Malladhi Venkateswara Rao
S/o. Vishwana dham, D.No 56-15-19/9, ward No 44, Ganapathi Temple street Vijayawada, krishna Dst-520010

Take notice that the above Execution Petition filed by the DHR/ Climant praying orders against **JDR-1&2.** The same is posted **to 27-09-2023** for your appearance on that day you should attend the court in person or through an advocate **at 10.30 A.M.** failing which the matter will be decided in your absence by the Hon'ble Court.
(By order of the Hon'ble Court)

Bathula Venkateswarlu, Advocate,
D.No 30-19-6, Chaparalavari Street,
Seetharamapuram,
Vijayawada - 520002
Mobile No.7702342345

స్పందనలో మూడు అర్జీలు

విశాలాంధ్ర-గంపలగూడెం : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం స్పందనలో 3 అర్జీలు అయినట్లు ఎంపీడీవో ఎర్రమల పిచ్చిరెడ్డి తెలిపారు. సొబ్బాల గ్రామం నుండి గొల్లమందల. మరియమ్మ గృహ నిర్మాణ బిల్లు చెల్లింపు జరగలేదని , మేడూరు మరియు సత్యాలపాడు గ్రామాలకు చెందిన ముత్యాల. రాంప్రసాద్ మరియు తదితర రైతులు గత ప్రభుత్వంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిర్మించిన గోకులాల నిర్మాణాలకు చెల్లింపులు జరగలేదని, ఊటుకూరు గ్రామం నుండి చెరుకూరి. కోటయ్య గ్రామపంచాయతీ రహదారికి అడ్డంగా గోడ నిర్మించారని, గోడను తొలగించాలని అర్జీలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వై. పిచ్చి రెడ్డి, తహసీల్దార్ జి .బాలకృష్ణ రెడ్డి, మరియు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

భర్త చేతిలో భార్య హతం

విశాలాంధ్ర-నందిగామ: కుటుంబ కలహాల నేపథ్యంలో భార్యపై భర్త దాడి చేయడంతో మృతి చెందిన సంఘటన నందిగామ మండలం కొత్తకంచల గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు గ్రామానికి చెందిన కస్తాల ప్రశాంతకుమార్‌కు అంగన్వాడి ఆయాగా పనిచేస్తున్న కస్తాల మరియవాణి(26)కి 11 సంవత్సరాల కిందట వివాహమైంది. వీరికి లక్కీ, లాస్య కుమారుడు కుమార్తెలు ఉన్నారు. నాలుగు సంవత్సరాలుగా మరియవాణి అంగన్వాడి ఆయాగా విధులు నిర్వహిస్తుండగా ప్రశాంత్ కుమార్ కూలీ పనులకు వెళ్తుంటాడు. మద్యానికి బానిసైన ప్రశాంత్‌కుమార్ తరచూ భార్యపై ఘర్షణ పడి గొడవలు జరిగిన సంఘటన ఉన్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం ప్రశాంత్‌కుమార్ భార్య మరియవాణిపై దాడి చేయగా గాయపడిన మరియవాణిని నందిగామ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పారిశుధ్య కార్మికుల సేవలు వెల కట్టలేనివి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : పారిశుధ్య కార్మికుల సేవలు వెల కట్టలేమని వారి సేవలు లేనిదే ప్రజారోగ్యం లేదని, కోవిడ్ సమయంలో ప్రాణాలను లెక్కచేయక విధులు నిర్వర్తించిన తీరు మరువలేనిదని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన పారిశుధ్య కార్మికుల సన్మాన, నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 2వ తేది వరకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి, రామవరప్పాడు, ప్రసాదంపాడు, గూడవల్లి గ్రామ పంచాలయతీలకు చెందిన 40 మంది క్లాప్ మిత్రలను సన్మానించి ఒక్కొక్కరికీ 10 కేజీల బియ్యం, 2 కేజీల కందిపప్పు, ఆయిల్ ప్యాకెట్‌లతో కూడిన నిత్యావసర కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ డీఆర్‌వో వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ వెంకటరమణ, ఇఇ రామలింగప్రసాద్, డీపీవో జయచంద్రగాంధీ, డీఎల్‌పీవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కార్నర్‌స్టోన్ ట్రస్ట్‌కు వంట సామాగ్రి

విశాలాంధ్ర-విజయవాడ : ఎన్టీఆర్ జిల్లా పాతపాడు గ్రామంలో ఉన్న కార్నర్ స్టోన్ చారిటబుల్ ట్రస్ట్ అనాధ వృద్ధాశ్రమంనకు లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ జూబ్లీ అధ్యక్షులు తోట పద్మారావు అధ్వర్యంలో సోమవారం వంట పాత్రలు ఉచితంగా అందజేశారు. లయన్ జూబ్లీ సభ్యులు మేరుగు వెంకట రమణ సతీమణి అనురాధ జయంతిని పురస్కరించుకుని10 కేజీ అన్నం వండే కుక్కరు, పళ్ళెలు, గరేటలు మొదలగు వంట సామాగ్రి నున్న- పాతపాడు ఏరియాలో ఉన్న ఆశ్రమానికి వెళ్లి అందజేశారు. అనంతరం వృద్ధులకు అ్న వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ వేమూరి సత్యనారాయణ, పీడీజీ మిరియాల వెంకటేశ్వరరావు, సెక్రెటరీ రామమోహన రావు , ట్రెజరర్ మాచిరాజు, లైన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ జూబ్లీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు తమ్ముళ్ల వినూత్న నిరసన

విశాలాంధ్ర-నందిగామ రూరల్ : తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ నందిగామ మండలం పరిధిలోని ఏటిపట్టు గ్రామాల నాయకులు వినత నిరసన కార్యక్రమం సోమవారం సాయంత్రం నిర్వహించారు ఈ సందర్భంగా నందిగామ మండల తెలుగుదేశం పార్టీఅధ్యుక్షుడు వీరంకి వీరాస్వామిన్,ప్రధాన కార్యదర్శి తోట నాగమలేశ్వరావు(బుజ్జి) సంయుక్తంగా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పై పెట్టిన అక్రమ కేసులను వెనక్కి తీసుకోవాలని లేదంటే ఇంకా ప్రజా ఉద్యమం తీవ్రతరమవుతుందని ప్రభుత్వన్నీ హెచ్చరించారు.మీరు సంక్షేమం ముసుగులో దోచుకో దాచుకో తినుకో అని చేస్తున్న దోపిడీ విధానాన్ని ప్రజలకు వివరించి చెప్పి ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నందుకు కావాలని కక్ష కట్టి మానాయుకుడుపై కేసుపెట్టారని,14 ఏళ్ల ముఖ్యమంత్రిగా,15 ఏళ్లు ప్రధాన ప్రతిపక్ష నేతగా, యువతకు స్ఫూర్తిగా ఐటీ విప్లవాన్ని తీసుకొచ్చి ఎంతో మంది నిరుద్యోగుల ఉపాధి కల్పనకై స్కిల్ డెవలప్మెంట్ పేరుతో సిమెన్సు కంపెనీ తో ఒప్పందం కుదుర్చుకొని 3710 కోట్ల రూపాయలు సిమెన్స్ కంపెనీ ఇస్తే 371 కోట్ల రూపాయలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చి ఎంతో మంది యువతకు శిక్షణ ఇప్పించి తద్వారా వేల కుటుంబాల్లో ఉపాధి వెలుగులు నింపితే అది చూసి ఓర్చుకోలేని ఈ రాష్ట్ర ప్రభుత్వం స్కీముల పేరుతో స్కాములు చేసే ఈ ప్రభుత్వ వక్రబుద్ధిని ఉపయోగించి ఎంతోమందికి ఉపాధి కల్పించిన స్కిల్ డెవలప్మెంట్ లో నిదులు దారి మళ్లించారని తప్పుడు ఆరోపణలతో చంద్రబాబు నాయుడు ని అరెస్టు చేశారని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు న్యాయస్థానంలో న్యాయ పోరాటం చేసి మచ్చలేని చంద్రుడిలాగా ఈ రాష్ట్ర ప్రభుత్వం అంటించిన అవినీతి మరకలు కడుక్కొని ప్రజల మధ్యకు వచ్చి ప్రజల చేత మరలా ఎన్నిక కాబడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చేసే అభివృద్ధి ప్రదాతగా నిలబడతాడని తెలియజేశారు. అవినీతి కేసుల్లో నాయకులు జైలుకు వెళ్లినప్పుడు బాధితులు బయటకు వచ్చి వారి గోడు వెళ్ళబోసుకోవడం

పతకాలు సాధించి రాష్ట్రానికి, జిల్లాలకు పేరు తీసుకురావాలి

- ఎన్టీ ఆర్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ అజీజ్

- ఫెడరేషన్ కప్ కు ఆంధ్రప్రదేశ్ సీనియర్ సాఫ్ట్ టెన్నిస్ జట్టు పయనం

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : జాతీయస్థాయిలో పతకాలు సాధించి రాష్ట్రానికి, జిల్లాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఎన్టీఆర్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ అజీజ్ పేర్కొన్నారు. ఈ నెల 1వ తేదీ నుండి ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలోని టెన్నిస్ కాంప్లెక్స్ లో జరుగుతున్న రాష్ట్ర సీనియర్ ఫెడరేషన్ కప్ మహిళ జట్టు శిక్షణ శిబిరం సోమవారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అజీజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో సాఫ్ట్ టెన్నిస్ దినదినాభివృద్ధి చెందుతుందని, జాతీయస్థాయిలో రాణించి ఫెడరేషన్ కప్ కు అర్హత సాధించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.దిలీప్ కుమార్ మాట్లాడుతూ గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ లో ఈ నెల 27 నుండి 29వ తేదీ వరకు జరుగనున్న జె.కె.ఖోడదరా 4వ ఫెడరేషన్ కప్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ కు ఆంధ్రప్రదేశ్ సీనియర్ మహిళ జట్టు పయనమైందన్నారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ అజీజ్ జట్టు సభ్యులకు క్రీడా దుస్తులను అందజేశారు. జట్టు సభ్యులకు రాష్ట్ర అధ్యక్షులు వి.శ్రీనుబాబు, కోశాధికారి బి.నీరజ, చైర్మన్ దారం నవీన్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అబ్దుల్ కరీమ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెన్నిస్ కోచ్ అహ్మద్, కృష్ణాజిల్లా, ఎన్టీఆర్ జిల్లా సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర జట్టుకు ఎంపికైన సభ్యుల వివరాలు ఇలా ఉన్నాయి. ఎమ్.భావన, పి.లావణ్య, సిహెచ్.గీతప్రీతి (కృష్ణాజిల్లా), ఆర్.హాసిని (గుంటూరు), జె.అబిగైల్, ఎమ్.మోక్ష (కడప), బి.మానస (అనంతపురం)లు ఎంపికయ్యారు.

మేలు చేయకుండా ఎలా వస్తారు : పోతిన

విశాలాంధ్ర-విజయవాడ (చిట్టినగర్): పశ్చిమ నియోజకవర్గం ఏం మేలు చేశారని పదేపదే వస్తున్నారని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పోతిన వెంకట మహేష్ ప్రశ్నించారు.పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మహేష్ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో వైయస్సార్ సిపి, వెల్లంపల్లి ఓటమి తధ్యమని, భగవంతుడు వచ్చిన జనసేన గెలుపును ఆపలేరన్నారు. 200 కోట్లు విలువ చేసే రెండెకరాల కార్మిక శాఖ స్థలంలో వైయస్సార్సీపీ కార్యాలయం పనులు పర్యవేక్షించేందుకు, 29వ తేదీన వాహన మిత్ర పేరుతో సితార సెంటర్లో సభలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వస్తున్నారా అంటూ ప్రశ్నిస్తూ..?జనసేన నిరసన ఎలా ఉంటుందో చూపిస్తామని తెలిపారు.

కావేరీ హాస్పిటల్ గుండె, ఊపిరితిత్తుల మార్పిడి బృందానికి ట్రాన్‌స్టాన్ పురస్కారం

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : చెన్నైలోని కావేరీఆసుపత్రికి చెందినగుండె, ఊపిరితిత్తుల మార్పిడి బృందానికి తమిళనాడు స్టేట్ ట్రాన్స్‌ప్లాంట్అథారిటీ (ట్రాన్‌స్టాన్) ప్రతిష్టాత్మక అవార్డును అందజేసినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. చెన్నైలోని కావేరి హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ అయ్యప్పన్పొన్నుస్వామి ఈ పురస్కారం పట్ల కృతజ్ఞతలుతెలుపుతూ, "ట్రాన్‌స్టాన్నుంచి ఈ గుర్తింపు పొందడం మేము ఎంతో గర్వకారణంగా భావిస్తున్నామన్నారు. ఇది గుండె, ఊపిరితిత్తుల మార్పిడిలో మా బృందం నిరంతర నిబద్ధతను చాటిచెబుతుందన్నారు. .మా బృందంలోని ప్రతి సభ్యుడు అవయవ మార్పిడి ద్వారా ప్రాణాలను రక్షించే లక్ష్యానికినిబద్ధులై ఉన్నారన్నారు. ఈ అవార్డు మా లక్ష్యాన్ని పునరుద్ఘాటిస్తుంది, మా సంరక్షణప్రమాణాలను మరింత పెంచడానికి మాకు స్ఫూర్తినిస్తుంది" అని తెలిపారు.

జాతీయస్థాయి సాఫ్ట్ టెన్నిస్ పోటీలకు సన్నద్ధం

-ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీ రావు

- జూనియర్ జాతీయస్థాయి పోటీల బ్రోచర్ విడుదల

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్: నగరంలో అక్టోబర్ 15 నుండి 19వ తేదీ వరకు స్థానిక ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో 18వ జూనియర్ జాతీయస్థాయి సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ నిర్వహించడం శుభపరిణామమని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీ రావు అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని స్పందన కార్యక్రమంలో జూనియర్ జాతీయస్థాయి సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ బ్రోచర్ ను కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల నుండి వచ్చే క్రీడాకారులకు మంచి ఆతిధ్యం ఇవ్వాలని నిర్వాహకులకు సూచించారు. పోటీలకు తాను కూడా హాజరు అవుతానన్నారు. అనంతరం అహ్మదాబాద్ లో 27 నుండి 29వ తేదీ వరకు జరుగనున్న ఫెడరేషన్ కప్ కు వెళ్ళే ఆంధ్రప్రదేశ్ మహిళ సాఫ్ట్ టెన్నిస్ జట్టు క్రీడాకారులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఫెడరేషన్ కప్ లో రాణించి రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని పేర్కొన్నారు. క్రీడాకారులను వారి యొక్క వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ చైర్మన్ దారం నవీన్ కుమార్, ఎన్టీఆర్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ సీఈఓ యు.శ్రీనివాసరావు, చీఫ్ కోచ్ ఎస్.ఏ.అజీజ్, టెన్నిస్ కోచ్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

28న రగ్బీ జూనియర్ జిల్లా జట్ల ఎంపిక

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : ఉమ్మడి కృష్ణా జిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 28 వ తేదీన కృష్ణా జిల్లా రగ్బీ జూనియర్ బాల బాలికల జట్ల ఎంపిక నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహిస్తున్నట్టు అసోసియేషన్ కార్యదర్శి ఎన్.చంద్ర కళ సోమవారం తెలిపారు.2005,2006,2007 సంవత్సరంలో జన్మించిన వారు ఎంపికలో పాల్గొనడానికి అర్హులని తెలిపారు.ఎంపికలు టాకిల్ రగ్బీ ఆట పద్ధతిలో జరుగుతాయని,పాల్గొనే క్రీడాకారులు ఆధారు,వయసు ధృవీకరణ పత్రాలతో 28 వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు హాజరు కావాలని తెలిపారు.ఎంపికైన జట్లు అక్టోబర్ 1,2 తేదీల్లో కర్నూల్ లో జరిగే అంతర జిల్లాల పోటీల్లో పాల్గొంటారని తెలిపారు

చలో అసెంబ్లీని అడ్డుకున్న పోలీసులు

విశాలాంధ్ర-గంపలగూడెం : జనసేన పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదా వెంకటేశ్వరరావు వైసీపీ నాయకుల అక్రమ ఇసుక దందా, మట్టి తవ్వకాలు నిలిపివేయాలంటూ ఈరోజు అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడం జరిగింది. గంపలగూడెం మండల పార్టీ జనసేన అధ్యక్షులు చింతలపాటి .వెంకట కృష్ణ మరియు గాదె వారి గూడెం సర్పంచ్ చెన్నా . శ్రీనివాస రావు ఈరోజు ఉదయం 6 గంటలకు చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా, నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా అడ్డుకొని పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లి నిర్బంధించారు .ఇసుక, మట్టి దందా చేసేది వైసిపి నాయకులు అయితే వాళ్లని అరెస్టు చేయకుండా ,జనసేన మండల పార్టీ నాయకుల్ని చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా అడ్డుకోవడం తగదని దీనికి నిరసనగా గంపలగూడెం మండల జనసేన పార్టీ నాయకులు అక్రమ నిర్బంధాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు జరపాల. రామకృష్ణ, బర్ల .బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉట్టికొండ. కృష్ణ, కార్యదర్శి రామిశెట్టి. శ్రీరామ్ , ఎస్.కె నాగుల్ మీరా, ఊటుకూరు. పవన్ కళ్యాణ్ ,కార్యదర్శి లింగమల .హరీష్, కార్యదర్శి వెంకటేశ్వరరావు తదితర జనసైనికులు కార్యకర్తలు అందరూ దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని తెలియ చేశారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఎర్రపాల .రామకృష్ణ ,బర్లా. బాలకృష్ణ ,ప్రధాన కార్యదర్శి ఉట్టికొండ .కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సత్వర పరిష్కారమే స్పందన ముఖ్య ఉద్దేశం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : స్పందన ఆర్జీదార్ల సమస్యలు సత్వర పరిష్కారమే స్పందన కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని, ఆర్జీదారుల సమస్యల పరిష్కరంలో అలసత్వం వహించరాదని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సోమవారం ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో స్వీకరించిన అర్జీల పరిష్కారంలో అధికారులు అలసత్వం లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో కూడిన పటిష్టమైన పరిష్కరాన్ని చూపాలన్నారు. ప్రతి అర్జీని పూర్తి స్థాయిలో విచారించి కాలయాపన లేకుండా పరిష్కరించాలన్నారు. స్పందనలోనే కాకుండా జగనన్నకు చెబుదాం పోర్టల్‌లో నమోదవుతున్న అర్జీలను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. జిల్లాలోని డివిజన్ అధికారులు, ఎంపీడీవోలు, తహాశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లతో పరిష్కారమయ్యే వినతులను కలెక్టర్ అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీపీ, ఐసీడీఎస్, హౌసింగ్, డ్వామా పీడీలు కే.శ్రీనివాస్, జీ.ఉమాదేవి, రజనీకుమారి, జే.సునీత, జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎం.విజయభారతి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి ఎం.రుక్మాంగదయ్య, పశుసంర్థక శాఖ జేడీ కే.విద్యాసాగర్, జిల్లా ఉద్యాన శాఖాధికారి బాలాజీకుమార్, ఆర్ అండ్ బీ ఎస్ఇ వీకే.విజయశ్రీ, ఇరిగేషన్ ఎస్ఇ విష్ణుమోహన్‌రావు, ఎల్‌డీఎం కే.ప్రియాంక, గ్రామ, వార్డు సచివాలయ ప్రత్యేకాధికారి కే.అనురాధ పాల్గొన్నారు.

దూర్వ గణపతిగా స్వామి దర్శనం

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక మెయిన్ రోడ్డులోని శ్రీ విగ్నేశ్వరస్వామి వారి దేవస్థానంలో సోమవారం గణపతి నవరాత్రి మహోత్సవాల భాగంగా 8వ రోజు శ్రీ దూర్వ గణపతి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా దేవస్థాన ధర్మకర్తల కమిటీ చైర్మన్ గంటా చంద్రశేఖర్, దేవస్థాన ఇఓ ప్రసాద్‌లు మాట్లాడుతూ నెల 28న స్వామి వారి ఊరేగింపు, అక్టోబర్ ఒకటో తేదీన భారీ అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సహాయకులు శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు బంటుమిల్లి సూర్యనారాయణరావు, బొర్రా రవికుమార్, సిద్దాబత్తుల నీలవేణి, భారతి, రాధిక, తాత రజనీకుమారి, వేదపండితులు పాల్గొన్నారు.

మహిళలు కుంకుమ పూజలు

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల బంక్ సెంటర్ లో నిర్విఘ్నంగా 8వ రోజు బాల వినాయక మండపంలో ప్రత్యేక పూజలు, పెద్ద ఎత్తున మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. లారీ ఓనర్ ట్రాన్స్పోర్ట్ అధినేత అనుమాల వాసు దంపతులు వినాయకుడుకి 32 కేజిల లడ్డును స్వామి వారికి సమర్పించారు. ప్రతి రోజు దాతల సహకారంతో జరుగుతున్న అన్నదాన కార్యక్రమాన్ని సోమవారం నాడు విజయవాడ వాస్తవ్యులు ఆర్ కె రాయుడు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని బాల వినాయక కమిటీ వారు తెలిపారు.

పోలీసుల అదుపులో జనసేన మండలాధ్యక్షుడు సతీష్

విశాలాంధ్ర-కంచికచర్ల : గుంటూరు జిల్లాలో ఇసుక తవ్వకాలు తక్షణమే నిలిపివేయాలంటూ జనసేన చలో అసెంబ్లీకి పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో జనసేన నాయకులను ఎక్కడికక్కడ అదుపులోకి తీసుకున్నారు.కంచికచర్ల మండల అధ్యక్షుడు నాయిని సతీష్ ను సోమవారం ఉదయం పోలీసులు అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇసుక అక్రమ తవ్వకాలపై ఆందోళనకు పిలుపునిచ్చిన నేపథ్యంలో కనీసం గొంతు ఎత్తే అవకాశం కూడా ఈ ప్రభుత్వం ఇవ్వడం లేదని నాయన సతీష్ విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ఇసుక రేటుని మూడు రెట్లు పెంచి సామాన్యునికి ఇసుక అందుబాటులో లేకుండా చేసిన జగన్మోహన్ రెడ్డి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. సామాన్యుడు ఇల్లు కట్టుకునే స్థితిలో లేకపోవడంతో తద్వారా భవన నిర్మాణ కార్మికుల పొట్ట కొట్టిన ఈ ప్రభుత్వం త్వరలోనే నేలమట్టం కాక తప్పదని ఆయన అన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవారాం మండలంలోని చిన్న అవుటపల్లి పుణ్య చార్టెస్ వృద్ధాశ్రమంలో సోమవారం శ్రీ దుర్గా ట్యుటోరియల్ కాలేజీ శ్రీ వెంకటేశ్వర ట్యుటోరియల్ కాలేజీ 1970 (మెట్రిక్యులేషన్) బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఉత్సాహంగా జరిగింది .ఆలాంటి ఉపాధ్యాయులు కీర్తిశేషులు వేమూరి గోపాలరావు, పిచ్చాచార్యులు ఫోటోలకు పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఉపాధ్యాయులు. సీపీఐ జిల్లా రైతు సంఘం అధ్యక్షులు గన్నవరం నియోజకవర్గ కార్యవరగా సభ్యులు ముక్కమాల ఉమమహేశ్వరవు,ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఒక్క చోట కూర్చుని చిన్నటి తీపి గుర్తులు జ్ఞాపకాలు,చిలిపి పనులను గుర్తు చేసుకొని ఆనందించారు. జీవితంలో కష్టపడి ఉన్నత స్థాయికి చేరటం ద్వారా మరో పది మందికి సహాయపడలని నిర్ణయించుకున్నారు ఈ పుణ్య చారిటీస్ కార్యదర్శి జాస్తి విజయ భూషణ్ కుమార్ మాట్లాడుతూ53 సంవత్సరాల క్రితం చదువుకున్న విద్యార్థులు అంతా ఒక చోటకు చేరుకుని నాటి తీపి గుర్తులు జ్ఞాపకాలను గుర్తు చేసుకోవటం శుభా పరిమాణం అన్నారు. ప్రతి సంవత్సరం ఒక సారి కలుకొని తమ ఆనందాన్ని కుటంభ విశేషాలు చెప్పుకుని సంతోషంగా గడపాలని నిర్ణయించారు.,ఈ కార్యక్రమంలో గూడవల్లి బాబూరావు,చౌదరి,బాబీ,లావు, చలపతి,సాంబశివరావు, శర్మ దేవినేని సులోచన పాల్గొన్నారు.

చలో విజయవాడకు అంగన్వాడీలను వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : అంగన్వాడి కేంద్రాల నుండి కార్యకర్తలు, సిబ్బంది ముందస్తుగా అరెస్టు, వేతనాల పెంపు సహా మినీ అంగన్వాడీ వ్యవస్థ రద్దుచేయాలని అధికారులు వేధింపులు తగ్గించాలని, తదితర డిమాండ్లతో 'చలో విజయవాడ'కు అంగన్వాడీలు పిలుపునిచ్చారు.సోమవారం 'చలో విజయవాడ'కు అనుమతి లేదంటూ అంగన్వాడీలను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అయితే, ఎట్టిపరిస్థితులలో సాయంత్రం వరకు పోలిస్‌స్టేషన్‌లో ఉండి నిరసన తెలుపుతూ విజయవంతం చేస్తామని అంగన్వాడీలు స్పష్టం చేశారు. తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కార్యక్రమం చేపడితే పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమనీ సెక్టార్ మహిళా లీడర్ నాగ మణి, ప్రాజెక్ట్ లీడర్ ఎం సువర్చల డిమాండ్ చేశారు. అంగన్వాడీల అరెస్టులను టీడీపీ, జనసేన, వామపక్షాలు, ఖండించాయి.

పాలీక్యాబ్ ఇండియా కొత్త బ్రాండ్ గుర్తింపు ఐడియాస్ కనెక్టడ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలో అతిపెద్ద వైర్లు, కేబుల్స్ తయారీదారు పాలిక్యాబ్ ఇండియా, దాని భవిష్యత్ వ్యాపార రోడ్‌మ్యాప్‌కు మార్గనిర్దేశం చేసే దాని పునరుద్ధరించిన బ్రాండ్ గుర్తింపు, తత్వశాస్త్రాన్ని ఆవిష్కరించింది. కేబుల్స్, వైర్ల తయారీలో దాని శ్రేష్ఠతకు ప్రసిద్ధి చెందినప్పటికీ, పాలిక్యాబ్ ఆధునిక గృహాల కోసం సమగ్రమైన విద్యుత్ పరిష్కారాలను అందించడానికి దాని పరిధులను సైతం విస్తరించింది. కొత్త బ్రాండ్ గుర్తింపును ఆవిష్కరించిన సందర్భంగా, పాలిక్యాబ్ ఇండియా లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఇందర్ జైసింఘాని మాట్లాడుతూ, తాజా బ్రాండ్ ట్యాగ్‌లైన్, 'ఐడియాస్. కనెక్టెడ్'ను జీవితాలను సులభతరం చేసే వినూత్న ఉత్పత్తులను తీసుకురావటం, ప్రకాశవంతమైన భవిష్యత్తుకు కనెక్ట్ కావటం అనే ఆలోచనతో రూపుదిద్దుకుందని అన్నారు.

ఐసిసి వరల్డ్ కప్ కోసం క్రికెట్ ఆస్ట్రేలియా కిట్ విడుదల

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): క్రికెట్ ఆస్ట్రేలియా (సిఏ) 2023 ఐసిసి మెన్స్ క్రికెట్ వరల్డ్ కప్ కోసం తన ప్లేయింగ్ కిట్ ను విడుదల చేసింది. యూనిఫార్మ్ ను దుస్తుల భాగస్వామి ఏఎస్?ఐసిఎస్ ద్వారా తయారుచేయబడింది. ఆస్ట్రేలియా యొక్క అంతర్జాతీయ ప్లేయింగ్ కిట్స్ పై కనిపించే ఫస్ట్ నేషన్స్ డిజైన్ కలిగి ఉంటుంది. ఈ ప్లేయింగ్ కిట్ లో స్లీవ్ పై గ్లోబల్ టెక్నాలజి కంపెనీ, ప్రస్తుత సిఏ భాగస్వామి, హెచ్?సిఎల్?టెక్ లోగో ఉంటుంది. మొట్టమొదటిసారిగా, ఐసిసి ఈవెంట్ లో హెచ్?సిఎల్?టెక్ ఆస్ట్రేలియా అధికారిక జట్టు అయింది.

అత్యంత విశ్వసనీయ, ప్రాధాన్య, ఇష్టపడే ఆన్‌లైన్ బ్రాండ్‌గా అమెజాన్ ఇండియా

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశ వ్యాప్తంగా ఉన్న వినియోగదారులు ఈ పండుగ సీజన్‌లో ఆన్‌లైన్‌లో షాపింగ్ చేయడానికి గతంలో కంటే ఉత్సాహంగా, గతంలో ఎప్పుడూ లేని ఆసక్తితో ఉన్నారని నీల్సన్ మీడియా ఇండియా స్వతంత్ర అధ్యయనం పేర్కొంది. అమెజాన్ ఇండియా తరఫున ఈ సంస్థ ఈ అధ్యయనం నిర్వహించింది. 81 శాతం మంది ఈ విషయంలో బలమైన సెంటిమెంట్, ఉద్దేశ్యం వ్యక్తం చేశారు. 78 శాతం మంది ఆన్‌లైన్ షాపింగ్‌ను విశ్వసించారు. 68 శాతం మంది వినియోగదారుల దృష్టిలో వారు ఎంచుకునే, వారికి అనుకూలమైన ఆన్‌లైన్ షాపింగ్ గమ్యస్థానంగా అమెజాన్ ఇండియా ఉందని ఈ అధ్యయనం వెల్లడించింది.

వ్యవస్థాపక సభ్యులుగా చేరిన యూఎస్‌ఏఐడీ సమృధ, ఐపీఈ గ్లోబల్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): న్యూయార్క్ నగరంలో యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ అత్యున్నత స్థాయి సమావేశాలలో భాగంగా జరిగిన గ్లోబల్ హెల్త్ కోసం ఇంపాక్ట్ ఇన్వెస్ట్మెంట్ ఇనిషియేటివ్ (ట్రిపుల్) ప్రారంభ కార్యక్రమంలో, యూఎస్ఏఐడీ -మద్దతు కలిగిన సమృధ్ హెల్త్కేర్ బ్లెండెడ్ ఫైనాన్స్ ఫెసిలిటీ దాని టెక్నికల్ సపోర్ట్ యూనిట్, ఐపీఈ గ్లోబల్, 37 ప్రముఖ సంస్థలతో కలిసి వ్యవస్థాపక సభ్యులుగా ప్రకటించబడ్డాయి. 2030 నాటికి మరింత సుస్థిర, సమానమైన స్థిరమైన సార్వత్రిక ఆరోగ్య కవరేజీ దిశగా " అనే కార్యక్రమాన్ని జపాన్ సొసైటీ యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ (యుఎన్ జి ఏ) నిర్వహించింది యూనివర్సల్ హెల్త్ కవరేజ్ (యూహెచ్ సి)కి కట్టుబడి ఉన్న ప్రపంచ నాయకులు దీనికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జపాన్ ప్రధాన మంత్రి ఫ్యూమియో కిషిదా, బిల్ గేట్స్, కో-చైర్, గేట్స్ ఫౌండేషన్ మరియు జీ7, 620, ప్రపంచ ఆరోగ్య సంస్థ, ప్రపంచ బ్యాంకు, గవి ప్రతినిధులు ముఖ్య ప్రసంగాలు చేశారు.

నగరంలో మామ మశ్చింద్ర చిత్ర యూనిట్ సందడి

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: విజయవాడ నగరంలో సూపర్ స్టార్ కృష్ణ మేనల్లుడు సుధీర్ బాబు సందడి చేశారు. అక్టోబర్ ఆరవ తేదీన విడుదల కానున్న మామా మశ్చి%శీ%ద్ర చిత్రం ప్రమోషన్ లో భాగంగా బందర్ రోడ్ లోని ఒక హెూటల్లో చిత్ర యూనిట్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో హీరో సుధీర్ బాబు మాట్లాడుతూ అమృతం సీరియల్ ఫేమ్ హర్షవర్ధన్ నటుడిగానే కాకుండా దర్శకుడిగా మారి మామా మశ్చీంద్ర అనే ఒక పూర్తిస్థాయి లవ్ కం ఎంటర్టైన్మెంట్ చిత్రాన్ని రూపొందించారని చెప్పారు. తాను ఈ చిత్రంలో మూడు విభిన్న క్యారెక్టర్లలో కనిపిస్తానని, దుర్గా క్యారెక్టర్ ఈ చిత్రానికి హైలెట్గా ఉంటుందని తెలియజేశారు. హర్షవర్ధన్ చెప్పిన కథ నచ్చిన వెంటనే ఈ చిత్రంలో నటించడానికి అంగీకరించినట్లు చెప్పారు. సినిమాకు సంబంధించి ఇప్పటికే విడుదలైన టీజర్ కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించిందని, త్వరలో ట్రైలర్ను రిలీజ్ చేస్తామని వివరించారు. అనంతరం దర్శకుడు హర్షవర్ధన్ మాట్లాడుతూ అమృతం సీరియల్తో తాను ప్రేక్షకులకు ఎంతగానో దగ్గర అయ్యానని, అలాగే నటుడు గా కూడా ప్రేక్షకులు నన్ను ఎంతగానో ఆదరించాలని చెప్పారు. తాను మొదట సింగర్ అవ్వాలని ఇండస్ట్రీకి వచ్చానని ఆ తర్వాత నటుడుగా రచయితగా మారాన ని తెలియజేశారు. దర్శకుడిగా మారిన తరువాత మొదటిగా మామా మశ్చీంద్ర చిత్రాన్ని తీశానని ఈ చిత్రం ప్రేక్షకులకు విపరీతంగా నచ్చుతుందని ఆయన పేర్కొన్నారు.తదనంతరం చిత్ర నిర్మాత సృష్టి మాట్లాడుతూ తాను ఎంబీఏ పూర్తి చేసిన తరువాత మొట్టమొదటిగా నిర్మాతగా మారి మామా మశ్చి%శీ%ద్ర అనే చిత్రాన్ని తీశానని చెప్పారు. ఈ చిత్రం ద్వారా ఇండస్ట్రీ గురించి పూర్తిగా తెలుసుకున్నానని, మంచి చిత్రాలు తీసి ప్రేక్షకులకు మరింత చేరువ అవ్వాలనేదే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు. తనకు హీరోయిన్గా అవకాశం వస్తే కచ్చితంగా నటించేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.

అంగన్వాడీ కార్యకర్తల చలో విజయవాడ భగ్నం

విశాలాంధ్ర-కంచికచర్ల : అంగన్వాడీల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని రాష్ట్ర అంగన్వాడీ నాయకులు పిలుపుమేరకు విజయవాడకు బయలుదేరి వెళుతున్న అంగన్వాడీ కార్యకర్తలను దొనబండ వద్ద పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. తమ న్యాయమైన సమస్యల పరిష్కారాన్ని కోరుతూ సోమవారం అంగన్వాడీ కార్యకర్తలు జగ్గయ్యపేట నందిగామ నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి బయలుదేరారు. అయితే పోలీసులు వారిని పరిటాల శివారు దొనబండ చెక్ పోస్ట్ వద్ద అడ్డుకొని అరెస్టు చేసి స్టేషనుకు తరలించారు. అనంతరం వారిని కంచికచర్ల ఓసి క్లబ్ కు తరలించారు..ఈ సందర్భంగా కార్యకర్తలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ తీరు చూస్తుంటే 'అమ్మ పెట్టదు.. అడుక్కు తినకూడదు' అన్న చందంగా ఉందని విమర్శించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తాము ఛలో విజయవాడ కార్యక్రమంలో పాల్గొని, తమ న్యాయమైన డిమాండ్లను అధికారుల ద్వారా ప్రభుత్వానికి నివేదించు కోవాలని భావించమన్నారు. అయితే ప్రభుత్వం తమ కార్యక్రమాన్ని పసిగట్టి, కసిపెట్టి పోలీసుల చేత అరెస్టు చేయించి, నిరసన కార్యక్రమాన్ని అడ్డుకోవడం దారుణమని అన్నారు. ప్రభుత్వం తమ సమస్యలను గుర్తించి, ముందే వాటిని పరిష్కరించి ఉంటే ఈరోజు నిరసన కార్యక్రమాలు చేపట్టే పరిస్థితికాని, మేము పోలీసుల చేతిలో అరెస్ట్ అయ్యే దుస్థితి కానీ ఉండేది కాదన్నారు. ఇకనైనా ప్రభుత్వం తమ గొంతు నొక్కి పెట్టడం మాని, డిమాండ్లను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాన్ని మేము అడిగేది ఇప్పుడు ఉన్న పరిస్థితులు బట్టి మా జీతాలు 26 వేలు పెంచమని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5లక్షల రూపాయలు పెంచమని, ఆయాలకు 3లక్షల రూపాయల బెనిఫిట్స్ కల్పించమని, 2020లో రిటైర్మెంట్ అయిన ఆయాలకు, టీచర్లకు ఇంతవరకు ఇవ్వలేదని, అంతేకాకుండా మాకు టిఎ డిఎలు ఇవ్వాలని, కూరగాయల బిల్లులు, స్వంత భవనాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నాం అని,మా కోరికలను నేరవేర్చు కునేందుకు వెళ్ళుతున్న మమ్ములను ఒక దొంగల లాగ అపి అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సార్ ఆడపడుచులంటే మా అక్క చెల్లిమ్మలని అంటున్నారు మరి ఇప్పుడు ఒక అన్న తమ్ముడు గా ఆడపడుచులను అక్రమంగా అరెస్టు చేసి స్టేషన్ కు తరలించడం న్యాయమేనా అని అన్నారు. ఇప్పుడు ప్రభుత్వం పోషక వారోత్సవాలు చేయమని తల్లులకు పోషకాలు గురించి చెప్పండి అని అన్నారు మాకు మాత్రం పోషకాలు మాకే ఏమి లేదు తిండే సరిగా లేకపోవడం వలన మేము ఎంతో ఇబ్బందులు పడుతున్నాం అని ఇప్పుడు పెరిగిన ధరలు బట్టి ముఖ్యమంత్రి సార్ మాకు ఇస్తున్న జీతాలు పెంచాలని,నాలుగురు ఉన్న కుటుంబంలో పోషణకు సరిపోవడం లేదని అన్నారు. పనిభారం పెంచారు, యాప్ లన్నారు అవి పనిచేయకపోవడం వల్ల పనిభారం ఎక్కువ అవుతుందని, ఒక్క వైపు రికార్డు పిల్లలను చూసుకుంటున్నం వర్క్ భారం ఎక్కువౌతుంది దానికి తగ్గ జీతం ఇవ్వాలని,పోషక ఆహారం వారికి పెట్టండి అంటున్నారు కాని మేము మాత్రం పోషక ఆహారం తినడం లేదు, మేము గొంతెమ్మ కోరికలు ఏమీ కోరడం లేదని మాకు న్యాయ మైనా కోరికలనే కోరుతున్నాం అని అన్నారు. మాకిచ్చే 10 వేలు రూపాయలు జీతం వల్ల మాకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఇవ్వడం లేదని,అదేమాంటే మీరు ప్రభుత్వం ఉద్యగులని అంటున్నారు. మా ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని ఎఫ్ఆర్సి యాప్ లను వెంటనే తీసివేయాలి అని మాకు వెంటనే 26వేలు వేతనాన్ని అమలు చేయాలని మా పదివేలు జీతాలు తో పిల్లలను చదివించుకోవలని, కుటుంబ పోషణ చేసుకోవాలి, అంగన్వాడీ టీచర్ అయితే ఎక్కడికైనా మీటింగ్ లకు వెళ్ళాలంటే తమతోపాటు భర్తగాని కొడుకు గాని బండి ఎక్కించుకుని తీసుకు వెళ్ళాలని, ఇప్పుడు ఇస్తున్న జీతాలు పెంచగపోగా అప్పులు చేయవలసిన అవసరం ఏర్పడిందని అన్నారు. సుప్రీంకోర్టు గ్రాడ్యుటి అమలు చేయాలని తెలిపిందని, కొన్ని రాష్ట్రాల్లో అమలు చేస్తుండగా మన రాష్ట్రంలో అమలు చేయడం లేదని అన్నారు.ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో పని భారం పెరుగుతున్న కూడా తమ విధులను నిర్వర్తిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట వత్సవాయి చిల్లకల్లు కంచికచర్ల అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.